నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,21 జనవరి 2025

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

– పచ్చదనం, పరిశుభ్రంతో మంచి ఆరోగ్యం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పలు వార్డులు, హిందూ స్మశాన వాటికలు పరిశీలించి తగు సూచనలు చేశారు. తొలుత లలిత నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గుబ్బలవారి పేట, అంకం వారి వీధి, సూర్య నగర్ తదితర వార్డుల్లో శానిటేషన్, డ్రైన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో పరిశుభ్రంగా, పచ్చదనం కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు, ఆయా వీధుల్లో డ్రైన్లు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే కైలాస భూమి ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుగా ఉంచాలని మున్సిపల్ అధికారులను కోరారు. పరిసరాల పరిశుభ్రతతో మంచి ఆరోగ్యం పొందచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ, ఏఇ, వర్క్ ఇన్స్పెక్టర్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పునరుత్పాదక ఇంధన సాంకేతికతలపై అవగాహనను పెంపొందించుకోవాలి

– ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ
– ప్రారంభమైన జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ ట్రైనింగ్ & లెర్నింగ్ (అటల్) అకాడమీ సహకారంతో ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆరు రోజులపాటు "ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ ఆప్టిమైజింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్ విత్ స్మార్ట్ మెటీరియల్స్ అండ్ స్టోరేజ్ సొల్యూషన్స్" అను అంశంపై నిర్వహించనున్న జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) సోమవారం సాయంత్రం నుండి ప్రారంభమైంది. విసి కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభమైన ఈ ఎఫ్‌డిపి ప్రోగ్రామ్‌కు ఇన్‌ఛార్జిఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ ఆన్‌లైన్‌లోను, యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ & ఎఫ్‌డిపి కో–ఆర్డినేటర్ ప్రొ.వి.వి.సుబ్బారావులు విచ్చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి.లింగరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు, సబ్జెక్ట్ నిపుణులకు వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదక ఇంధన సాంకేతికతలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. అత్యాధునిక సాంకేతికతలు, స్మార్ట్ మెటీరియల్స్‌పై దృష్టి సారించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వ్యవస్థలను ఆప్టిమైజ్ చేసేందుకు ఈ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు శక్తి, పర్యావరణం, ఆర్థిక మరియు విద్యపై ఆధారపడి ఉన్నాయని, వచ్చే 50 ఏళ్లలో ప్రపంచం మొత్తం వీటిపై ఆధారపడే ముందుకు వెళుతుందన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ప్రస్తుతం ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం అన్వేషిస్తుందని, ఈ ఎఫ్‌డిపి ద్వారా యువ అధ్యాపకులు మెరుగైన పరిశోధన చేపట్టాలన్నారు. ఆరు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ప్రతీ రోజు సాయంత్రం 6గంటలనుండిరాత్రి9గంటలవరకు జరుగుతుందన్నారు. మొత్తం 9రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, గుజరాత్‌ల నుండి వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 138 మంది అధ్యాపకులు ఎఫ్‌డిపికు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిపి కో–కోఆర్డినేటర్&మెకానికల్ ఇంజనీరింగ్‌విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.దిలీప్‌కుమార్,ఐఐటి, ఎన్ఐటి మరియు యూనివర్శిటీల నుండి రీసోర్స్‌పర్సన్‌లు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యమే కారణం

అల్లవరం, మేజర్‌న్యూస్ : అల్లవరం మండలం గోడి గ్రామం కొత్త కాలనీలో విద్యుత్ ఘాతుకానికి గురై చిరంజీవి లాస్య చేతిని కోల్పోవడం, తల్లి తీవ్ర గాయాలు పాలవడం చాలా దురదృష్టకరమని ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఈ సంఘటనకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ పూర్తి నిర్లక్ష్యం కారణం అని, గతంలో అనేక పర్యాయములు విద్యుత్ వైర్లు క్రిందకి వేలాడుతున్నాయని విద్యుత్ అధికారులకు స్తంభాలు మార్చమని ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని ఆ నిర్లక్ష్యం కారణంగానే చిన్నారి వికలాంగురాలుగా మారటం జరిగిందని దీనికి తక్షణమే అల్లవరం ఎలక్ట్రికల్ ఏఈని, డిఈని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం, అదేవిధంగా చేతిని కోల్పోయిన చిన్నారి లాస్యకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కొత్త కాలనీలో వేలాడుతున్న వైర్లను, విద్యుత్ స్తంభాలను మార్చాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గాయాలు పాలైన కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవు శ్రీనివాసరావు, కుక్కల అర్జున్ రావు మొదలగువారు పాల్గొన్నారు.

సిహెచ్.మురళీకి జెఎన్‌టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు సిహెచ్. మురళీ సిద్ధాంత వ్యాసం "హార్మోనిక్ రిడక్షన్ ఇన్ విండ్ ఎనర్జీ బేస్డ్ పైవ్ ఫేజ్ స్క్విరల్ కేజ్ ఇండక్షన్ జనరేటర్ ఇంటిగ్రేటెడ్ టు గ్రిడ్ యూజింగ్ మోడర్న్ కంట్రోల్ టెక్నిక్స్" జెఎన్‌టియుకె అధి కారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. సిహెచ్.మురళీ తన సిద్ధాంత వ్యాసాన్ని తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా. సిహెచ్.చెంగయ్య ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

పశు వైద్య శిబిరాలు ఏర్పాటు

చింతూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతులకు మేలు చేసే విధంగా రాష్ట్రం మొత్తం మీద పశు ఆరోగ్య శిబిరాలు జనవరి 20 నుండి జనవరి 31 వరకు ప్రతి రోజు మండలానికి రెండు శిబిరాలు జరిగే విదంగా ప్రణాళిక చేసారు. దీనిలో భాగంగా చింతూరు మండలంలో సోమవారం రోజు కుమ్మూరు, చింతూరు గ్రామాల్లో రెండు టీములు ద్వారా రెండు శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మన్ని కుమ్మూరు సర్పంచ్ ముచ్చిక నాగార్జున ప్రారంభించారు. కుమ్మూరు గ్రామ పశు ఆరోగ్య శిబిరంలో మొత్తం 63 రైతులు పాల్గొని తమ పశువులకు, జీవాలకు కావలిసిన మందులు, ఆరోగ్యం బాగోలేని వాటికి చికిత్సలు చేయించడం జరిగింది. చింతూరు గ్రామ పశు ఆరోగ్య శిబిరంలో 40 రైతులు పాల్గొన్నారు. పశువులకు టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీను, అన్వేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నలు, పెన్సిళ్ళు అందజేత

రావులపాలెం, మేజర్ న్యూస్ : సీనియర్ రాజకీయ నాయకులు, ఎన్డియే నేత తెలుగురైతు ప్రధానకార్యదర్శి, కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణకు నూతన సంవత్సరం పురస్కరించుకొని వచ్చిన సుమారు ఆరువందల పెన్నలు పుస్తకాలు పెన్సిళ్లను మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో పాఠశాలలకు పంపించారు. ఈతకోట గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రామంలోని మెయిన్ రోడ్డులో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల. మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు పాఠశాలలోని అంగన్వాడీ విద్యార్థులకు, బాబా నగర్‌లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో పెద్దలు తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి), గోపాలపురం నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కోకన్వీనర్ గంట్రోతు వీరగోవిందరావు, మాజీ ఎంపిటిసి మానే గోవిందు, జెడ్పి పాఠశాల కమిటీ చైర్మన్ పిప్పర రమేష్, జనిపిరెడ్డి వెంకట సురేష్, తోట నాగరాజు, ఆకుల శ్రీను (టీవీ శ్రీను) జనసేన పార్టీ వీర మహిళ, సమాజ సేవకురాలు గంట్రోతు దుర్గాదేవి, గొర్రెల నాగరాజు, ఆకుల శివ, మల్లేశ్వరపు శ్రీనివాస్, గంట్రోతు దుర్గా సురేష్ తదితరులు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ఎమ్ లు కొవ్వూరి కృష్ణారెడ్డి, వర సోమయ్య, పిఈటీ టేకి రామకృష్ణ, పెద్దలు మాట్లాడుతూ ఎల్లప్పుడు నిత్యం సమాజ సేవలో కొనసాగుతు పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తు, విద్యార్థులకు చేయూత నిచ్చిన పెద్దలు రామకృష్ణను అభినందించారు.

పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల అభివృద్ధి అధికారులు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరిగతిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్ పాల్గొన్నారు.

సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలి

– తెల్లవారు జామునే పారిశుధ్య పనులు తనిఖీ చేసిన కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామునే.. తీవ్రమైన మంచులో కమిషనర్ భావన పర్యటించారు. నగరంలోని రామారావు పేట మూడు లైట్ల జంక్షన్, భానుగుడి జంక్షన్ చార్మినార్ టీ సెంటర్ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకుంటున్నారా? అని ఆరా తీశారు. అపార్టుమెంట్ల నుంచి చెత్త సేకరణ గురించి ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు కూడా కాకినాడ నగరాన్ని క్లీన్డ్ సిటీగా ఉంచేందుకు సహకరించాలని, పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్, ఇన్‌స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాలు జరుపండి

– కార్మికశాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానం ద్రాక్షారామం లో ఫిబ్రవరి 8వ తేదీ నుండి 14 వరకు జరుగు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలపై స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి మరియు సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు, అభిషేక పురోహితులు, చండీ పారాయణదారులు మరియు మరియు ఆలయ సిబ్బంది, భక్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలుగురు దేవస్థాన సభ్యులకు వైదిక కమిటీ ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కమిటీ దేవస్థానంలో జరిగే ప్రతి వైదిక కార్యక్రమంలో ముహూర్తములు, విధి విధానాలను నిర్ణయిస్తారని కార్యనిర్వాహణాధికారిణి మీడియా వారికి తెలియజేశారు. ఎన్నడూ జరగనటువంటి విధముగా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాలు జరపాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ కుమారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వై.శివ శంకరరావుకు జెఎన్‌టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు వై.శివ శంకరరావు సిద్ధాంత వ్యాసం "డ్యాంపింగ్ అనాలిసిస్ ఆఫ్ లేయర్డ్ స్ట్రక్చర్స్ – ఏ ఫ్యూ కేసెస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. వై.శివ శంకరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.వి.వి.సుబ్బారావు మరియు యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కె.మల్లిఖార్జునరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

– డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : డయల్ యువర్ కమిషనర్, ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 15 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 25కిపైగా సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో అభివృద్ధి పనులు, పంచాయతీలలో డ్రింకింగ్ వాటర్, పరిశుభ్రతపై ఎంపీడీవో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం మండలం పరిషద్ కార్యాలయం నందు పీజీఆర్ ఎస్ (స్పందన) కార్యక్రమం, పంచాయతీ కార్యదర్శిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో హౌసింగ్ ప్రోగ్రెస్ నిమిత్తంరివ్యూ సమావేశం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పి ఎస్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు ఉన్నారు.

వార్షిక తనిఖీలలో భాగంగా కాకినాడ విచ్చేసిన రాష్ట్ర డిజిపి

– మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : వార్షిక తనిఖీలలో భాగంగా కాకినాడ జిల్లా కాకినాడ పోలీస్ అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావుని, ఐజి అశోక్ కుమార్‌ని మరియు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువ కప్పి, పుష్ప గుచ్చం అందించారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

– సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి
– పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్

పిఠాపురం, మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్ అన్నారు. స్థానిక చిన్నమాంబపార్క్‌లో అక్కడివారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు గురించి మరియు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు తెలియజేస్తూ... అవగాహన కల్పించారు. స్థానిక బంగారం రావి చెట్టు సెంటర్లో వాహనదారుల యొక్క వాహనాల పత్రాలు తనిఖీ చేసి నెంబర్ ప్లేట్లు లేని, సరియైన పత్రాలు లేని వాహనాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం అయినదన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై చలానా విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ యొక్క ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ ఆదనపు ఎస్సై జానీ భాషా మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి గిన్నెలు, బియ్యం పంపిణీ

చింతూరు,మేజర్న్యూస్ : చింతూరు మండలంలోని కోదేరు గ్రామంలో కుంజా ముత్తమ్మ ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు సోమవారం చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, బట్టలు, గిన్నెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇల్లా చెన్నారెడ్డి, తెలుగు యువత కార్యదర్శి శీలం తమ్మయ్య, ప్రసంగి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

హరిదాసునలను సత్కారం సురేష్ శర్మ బ్రదర్స్

అనపర్తి, మేజర్ న్యూస్ : సంక్రాంతి నెల ప్రారంభం నుండి సంక్రాంతి పండుగ పూర్తి అయ్యేంత వరకు నెల రోజులు పాటు వేకువ జామునే బయలుదేరి హరినామ సంకీర్తనలతో గ్రామం అంతా తిరుగుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అందరికీ తెలియపరిచి వారే హరిదాసులు. నేటి తరుణంలో అట్టి హరిదాసులను కూడా ప్రజలు పట్టించుకోని పరిస్థితి. కానీ కుల వృత్తినే నమ్ముకుని ప్రతి సంవత్సరం హరినామ స్మరణతో విశేష సేవలు అందించిన ఇద్దరు హరిదాసులను స్థానిక సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రెడ్డి సురేష్ శర్మ బ్రదర్స్ నూతన వస్త్రాలు స్వయంపాకం పాదరక్షలు దక్షిణ తాంబూలాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రామ మోహనరావు సర్వలక్ష్మి దంపతులు పప్పు రవి దుర్గ దంపతులు రెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పదవికి వన్నె తెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

– గారపాటి శ్రీనివాస్ చౌదరి, చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు

ఆలమూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా ఆ పదవికి వన్నెతెచ్చిన ఘనత నాయకుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు దక్కుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల జనసేన పార్టీ నాయకుడు, చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఆలమూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో ఒక్కరే సీఎం, ఒక్కరే డిప్యూటీ సీఎం ఉంటారని, ఉమ్మడి కూటమి నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. తెలుగుదేశం నాయకులు, వైసిపి వారి మాయ మాటలలో పడకుండా, జనసేన, బిజెపితో మరింత ఐకమత్యంగా ముందుకు సాగాలని కోరుకుంటూ, ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ వారు ప్రజా సేవలో నీతి నిజాయితీగా ముందుకు సాగుతూ ఉన్నారని, ఎప్పుడూ ఎక్కడ అవినీతికి పాల్పడని, గొప్ప నాయకుడు ఒక పవన్ కళ్యాణ్ మాత్రమేనని చెప్పారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజా సేవే, తన ధ్యేయమని, ప్రజల కోసం, రాష్ట్రం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం, ఆంధ్ర రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి కోసం రైతుల భవిష్యత్తు కోసం యువత భవిష్యత్తు కోసం, జనసేన

పార్టీని, దేశంలోనే ఒక గొప్ప పార్టీగా నిలబెట్టిన మహోన్నతమైన వ్యక్తిత్వం ఉన్న, మా నాయకుడు ఒక పవన్ కళ్యాణ్ మాత్రమేనని, మేము గర్వంగా ఒక జన సైనికుడిగా చెప్పగలను. గత వైసిపి ప్రభుత్వం లో నలుగురైదురు డిప్యూటీ సీఎంలుగా చేసినా, రాష్ట్ర ప్రజలకు ఎవరు ఏనాడు వారు ప్రజలకు గుర్తు లేరని, డిప్యూటీ సీఎం పదవికి ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే వన్నె తెచ్చారని, తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుర్తుండేలా ఆంధ్ర రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను పెంచి, దేశ ప్రజలకు గుర్తుండేలా, ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి వన్నెతెచ్చిన, గొప్ప నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉన్నారని, మన దేశ రాజకీయాలలో ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి, ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సారధ్యంలో, హెూం శాఖ కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షా తర్వాత స్థానంలో, భారత దేశంలో అత్యంతశక్తివంతమైన నాయకుడిగా పవన్ కళ్యాణ్ మాత్రమే ఉన్నారని, అంతటి మహోన్నతమైన వ్యక్తికి, మరి ఎవరు సాటి రారని, డిప్యూటీ సీఎం పదవికి వన్నె తెచ్చేది ఒక్కరే ఉండాలని, అది మా నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమే ఉండాలని కోరుకుంటూ, భవిష్యత్తులో మా నాయకుడు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఉన్నామని, అదేవిధంగా కొత్తపేట నియోజకవర్గంలో, జనసేన పార్టీకి తిరుగు లేదని, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ నాయకత్వం ఎంతో పటిష్టమైన స్థితిలో నాలుగు మండలాల్లోనూ ఉన్నదని బండారు శ్రీనివాస్ నాయకత్వంలో పనిచేయడం మేము ఎంతో గర్వపడుతూ ఉన్నామని, రేపటి ఎమ్మెల్యేగా బండారు శ్రీనివాస్ ని చూడాలని జనసేన సైనికులు కోరుకుంటున్నారని గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

అనపర్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సహాయ సంచాలకులు డాక్టర్. వై. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లా డుతూ పశుసంవర్ధక శాఖ, ఉన్నతా ధికారుల ఆదేశాల ప్రకారం మండల స్థాయిలో పశు వులు అన్నిటికీ ఉచితంగా వైద్య సేవలు అందించేందుకుగాను ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరంలో పశు వైద్యులచే పశు వులన్నింటికీ అవసరమైన పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగంగానే నట్టల నివారణ, సన్న జీవ ల టీకాలు, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు సాధారణ ఆరోగ్య సమస్యలను వైద్యులు గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశువ్యవస్థ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఆ కార్యక్రమాలను, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

స్మశాన వాటికకు భూమి కేటాయించండి

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ అధ్యక్షతన పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా ఆధ్వర్యంలో తూర్పు లక్ష్మీపురం గ్రామంలో స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావుకు సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల రాజా మాట్లాడుతూ తూర్పు లక్ష్మీపురం గ్రామంలో సుమారు 50 సంవత్సరాలు నుంచి స్మశాన వాటిక లేదన్నారు. అల్లూరి సీతారా మరాజు జిల్లా అడ్డతీగల మండలం కిమ్మూరు గ్రామంకి మేము వెళితే అక్కడ ప్రజలుతో మాకు ఇబ్బంది ఉండకూడదు అని మాక ంటూ మా గ్రామానికి ఒక స్మశానం ఖచ్చితంగా ఉండాలని వారు తాసిల్దార్ డిమాండ్ చేశారు. దీనిపై మండల తహసిల్దారు సానుకూ లంగా స్పందించి వారం రోజుల్లో మీకు స్థలాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పతివాడ వెంకటేశ్వరావు మండల నాయకులు బండారు సూరిబాబు గరికి.నాగు కర్రెడ్ల యేసు తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు చక్రపాణికి ఆర్ట్ లెజెండ్ అవార్డు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం నగరానికి చెందిన ప్రముఖ చిత్రకళాకారుడు తూమురౌతు చక్రపాణిని కోనసీమ చిత్రకళా పరిషత్ పోటీల్లో ఆర్ట్ లెజెండ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు చక్రపాణి అమలాపురంలో జరిగిన 35వ అంతర్జాతీయ కోనసీమ చిత్రకళా పరిషత్ బ్రహ్మోత్సవాల్లో ఈ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వాహకులు కోనసీమ చిత్రకళాపరిషత్ వ్యవస్థాపకుల కొరసాల సీత రామస్వామి మాట్లాడుతు చిత్రకారులను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడమె సంస్థ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ శిల్పి రాజ్ కుమార్ వడియార్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. కృష్ణాష్టమి చిత్రమునకు గాను ఆర్ట్ లెజెండ్ అవార్డును వడియార్ చేతుల మీదుగా అందజేశారు. చిత్రలేఖనంలో చక్రపాణి కనపరచిన ప్రతిభను ప్రశంసించారు. చక్రపాణి చిత్రలేఖనంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రపంచ స్థాయి చిత్రకారుడిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఏలేశ్వరం పట్టణ ప్రజలు పలువురు ఆయనకి అభినందనలు తెలియజేశారు.

బిఆర్‌కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన జనసేన పార్టీ జగ్గంపేట ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ప్రముఖ న్యూస్ ఛానల్ బిఆర్‌కె న్యూస్ 2025 క్యాలెండర్‌ను సోమవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆవిష్కరించారు. జగ్గంపేట కృష్ణవేణి సెంటర్ వద్ద నిర్వహించిన సమావేశానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై బిఆర్‌కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించి బిఆర్‌కె న్యూస్ రిపోర్టర్ బాపిరాజు, ఇతరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం సంచలన వార్తలు టెలికాస్ట్ చేస్తూ , ప్రజా పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తన మీడియా ద్వారా తీసుకెళ్తున్న బిఆర్‌కె న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్‌కె న్యూస్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మీడియా ప్రతినిధులు, జనసేన నాయకులు మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను తదితరులు ఉన్నారు.

పాడి రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పాడి రైతులు పశు వులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెద్దాపురం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తుమ్మల రామస్వామి తెలిపారు. సోమవారం పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాండ్రకోట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దీనిలో భాగంగా తాటిపర్తి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డా.గంగాభవాని, మస్తాన్ బీ, సిబ్బంది, తదితరులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.

శ్రీప్రకాష్‌లో 4వ రోజు చేరిన 13వ నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం రామారావుపేటలో శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో జరుగుతున్న 13వ జాతీయ స్థాయి పాఠశాలల చదరంగ పోటీలు 4వ రోజు హెూరాహెూరీగా జరిగాయి.

ఈ పోటీలను పర్యవేక్షించడానికి కాకినాడ 3వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ హెచ్.మానిక్, అడ్వైజర్ వై.డి.రామారావు, చెస్ ఛాంపియన్‌షిప్ మరియు సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది డా.నరసింహన్, డా.విజయ్ నరసింహన్, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వీరన్న చౌదరిలు ఆటను పర్యవేక్షించి, చెస్ క్రీడాకారులకు మెళకువలు తెలియజేశారు. దీనిలో భాగంగా చదరంగం క్రీడ మెదడుకు పదును పెట్టే క్రీడ అని, చెస్ ఆడేవారు చాలా మానసిక ధృడత్వం కలిగి ఉంటారని, చాలా తెలివిగా ఆలోచిస్తారని వారు తెలిపారు. పోటీలకు ఆతిధ్యం ఇచ్చిన శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్‌ను వారు ప్రశంసించారు.

కుంభమేళాకు అదనపు ప్రత్యేక రైలు సర్వీసు నడపాలి

– కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ, మేజర్ న్యూస్ : మహా కుంభమేళా సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కాకినాడ టౌన్ నుండి ప్రయాగ్ రాజ్ కు అదనపు ప్రత్యేక రైలు సర్వీస్ నడపాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు ఉత్తరప్రదేశ్ లో ప్రయాగ్ రాజ్ వద్ద నిర్వహించనున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపారు. ఇందులో భాగంగా గతంలో రైల్వే శాఖ మంత్రిని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 20న కాకినాడ నుండి ప్రయాగ్ రాజ్ కు నేరుగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అయితే భక్తుల రద్దీ మరింత ఎక్కువగా ఉన్నందున కాకినాడ నుండి మరో అదనపు ప్రత్యేక రైలు సర్వీస్ నడపాలని రైల్వే శాఖ మంత్రిని కోరడం జరిగింది అన్నారు. తద్వారా కాకినాడ జిల్లా నుండి మరింత మంది భక్తులు ఎటువంటి రవాణా ఇబ్బందులు లేకుండా కుంభమేళాకు హాజరయ్యే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

వేక్సిన్ వేయించుకొని పశు సంపదను కాపాడుకోవాలి

– సర్పంచ్ లక్ష్మీ దుర్గ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రైతులు పశువులకు వేక్సిన్ వేయించుకొని పశు సంపదను కాపాడుకోవాలని బడదనాంపల్లి గ్రామ సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీ దుర్గ అన్నారు. మండలం లోని బడదనాంపల్లి గ్రామంలో నిర్వహించిన పశు ఆరోగ్య సిభిరాన్ని సర్పంచ్ లక్ష్మీ దుర్గ ప్రారంభించారు. పశు వైద్యాధికారి తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో తెల్ల జాతి, నల్లజాతి పశువులు, మేకలు గొర్రెలకు డి వార్మింగ్ నటల నివారణ వేక్షిన్, కోళ్లకు ఆక్సిటె ట్రాలజన్ పౌడరు వేయడం జరిగింది. మండలంలోని గడువోకుర్తి, బడద నాంపల్లి పంచాయతీలలో సోమవారంనిర్వహించిన పశు వైద్య శిబిరం లో82 కుటుంబాలకు చెందిన రైతులు పాల్గొని పశువులకు వేక్సిన్ వేయించడం జరిగిందన్నారు. 79తెల్లజతి, 28నల్లజాతి పశు వులు, గొర్రెలు మేకలకు 101డివర్మింగ్ (నట్టాలనివారణ మందులు) 120కోళ్ళుకు ఆక్సిటెట్రాసైక్లోన్ పౌడర్ ఇచ్చినట్లు మండల పశు వైద్యాధికారి తరుణ్ కుమార్ తెలిపారు. మండలంలో జనవరి 30 వరకు పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.ఎల్ ఎస్ ఏ లక్ష్మణ్ రావు. ఏహెచ్ఏఎస్ చప్పా వీరబాబు. సుబ్బరాజు. రమణ.చిన్నయ్య, వెంకటేష్ కిషోర్ ,ప్రవీణ్ ,యేసు , వెంకటేష్ ,వెంకన్న , రాజు , రవికుమార్ వైద్య సేవలు అందించారు. బడదనాంపల్లి పశు ఆరోగ్య శిభిరకార్యక్రమంలోపశు వైద్యాధికారి డాక్టర్ తరుణ్ కుమార్, ఎంపీటీసీ చుంద్రు లోవ కుమారి, ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం,పీసా చైర్మన్ సత్తిబాబు, వెటర్నరీ అసిస్టెంట్లు ఉన్నారు.గడువోకుర్తి పశుఆరోగ్య శిభిరాన్ని సర్పంచ్ సవిరాల చంద్రుడు ప్రారంభించారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే తీరును

పరిశీలించిన డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.సరిత

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరిగే రెండవసారి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్.సి.డి.సి.) లో ఇంటింటి సర్వే పెద్దాపురం డివిజన్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, కాకినాడ జిల్లా డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.సరిత తెలిపారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసిందని, సర్వేలో భాగంగా అర్బన్ ఏరియా, గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అని తేడా లేకుండా ప్రతీ ఒక్కరిని, ఆశా, ఎఎన్ఎంలు అనుమానిత కేసులను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పరీక్ష నిమిత్తం రిఫర్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

శరీరంపై స్పర్శలేని రంగుమారిన మచ్చలు, కళు ళ, కాళ్ళు, చేతులు అంగవైకల్యం ఉన్నచో ఆశ మరియు ఎఎన్ఎం దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేసి, వైద్యాధికారి నిర్ధారణ తరువాత ఎండిటి మందులు ఉచితంగా పంపిణీ చేయబడుతుందని ఆమె తెలిపారు. మొదట మచ్చ రూపంలో ముందుగా గుర్తించగలిగే కుష్టు వ్యాధి ముందుగా నయమవడమే కాకుండా అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చునే విషయం కరపత్రాల ద్వారా, ప్రతీ ఇంటికి చేరేలా, అలాగే ప్రధాన కూడళ్ళ వద్ద బ్యానర్లు ప్రదర్శించేలా ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా రాజుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రత్తిపాడులో జరుగుతున్న సర్వేలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ప్రత్తిపాడు మండలంలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న దేవర్స్ హాస్పటల్‌ను తనిఖీ చేశారు. ఈమె వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ దాడులలో 1600 లీ. బెల్లపు ఊట ధ్వంసం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని సోమవారం పెద్దాపురం మండలంలోని జి.రాగంపేట గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 1600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం నగర పంచాయతీలో సర్వీస్ ప్రొవైడర్ నమోదు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : వృత్తి విద్యలో నైపుణ్యం సాధిస్తే ఉన్నచోటనే ఉపాధి అవకాశాలు కలుగుతాయని నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. సోమవారం ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సర్వీస్ ప్రొవైడర్ నమోదు అవగాహన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

నగర్ కమిషనర్ మురుగుర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ హెూమ్ ట్రయాంగిల్ సంయుక్తంగా నిర్వహించే ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణలో ఎలక్ట్రీషియన్, ఏసీ మెకానిజం, రిఫ్రిజిరేషన్, రివైండింగ్, బ్యూటిషియన్ తదితర వృత్తి కోర్సుల్లో నిష్ణాతులైన శిక్షకులచే సెక్షన్ ఇవ్వబడుతుందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణలో పాల్గొని వాడు నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ఈ చదవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు నిరుద్యోగ యువతీ యువకులు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్.సాంబమూర్తికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎన్.సాంబమూర్తి సిద్ధాంత వ్యాసం "డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ హైబ్రిడ్ వెక్టార్డ్ మీడియన్ ఫిల్టర్ ఆర్కిటెక్చర్ ఫర్ రియల్-టైమ్ ఎన్విరాన్‌మెంట్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ &కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎన్.సాంబమూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎం.కామరాజు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

రావులపాలెం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రావులపాడు జాతీయ రహదారి ప్రక్కన వంతెన సమీపంలో గల చెట్ల మధ్య సుమారు వయసు 30 నుంచి 35 సంవత్సరాలు గల మగ మృతదేహం ఉన్నట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసారు. చనిపోయిన వ్యక్తి ఎరుపు రంగు షర్టు, లేత గోధుమ రంగు కాటన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. జుట్టు కొద్దిగా ఉన్నది. లారీ క్లీనర్ లేదా డ్రైవర్ అయి ఉండొచ్చని పోలీస్‌లు అనుమానం వ్యక్తం చేసారు. సదరు మృతదేహం బంధువులు గుర్తుపట్టుటకు కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 65 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించే విధంగా జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె అన్నారు. రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీలోని దోనెలపాడు దాటిగుమ్మి కాలువ నుండి దొర చెరువు వరకు నీటిని మళ్లించాలని అదేవిధంగా బూతుల పాలెం గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, గడుఓకుర్తి పంచాయతీ సర్పంచ్ సవిరాల చంద్రుడు దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం దుచ్చర్తి పంచాయతీ డి.పోలవరపు పాడు గ్రామంలో నివసిస్తున్న కొందు

గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు వర్తింప చేయాలని పంగి సన్యాసి రావు, వంతల శ్రీను, వంతల ఈశ్వరరావు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం సీమగండి గ్రామం నుండి ధారగూడెం గ్రామ వరకు ఒక కిలోమీటర్లకు బిటి రోడ్డు అదేవిధంగా దారగూడెం నుండి సోకులగూడెం వెళ్లే మెయిన్ రోడ్డు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల కు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని నెర్రం అబ్బులు, వలల సోమరాజు దరఖాస్తు సమర్పించారు. నేను బీటెక్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నానని ఏమైనా ఉద్యోగము ఇప్పించాలని వై.రామవరం మండలం కోట గ్రామానికి చెందిన పల్లాల బంగారమ్మ దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టుకు ముంపున గురైన 18 సంవత్సరాల నిండిన తనకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని దేవీపట్నం మండలం గానుగులగొందికి గ్రామానికి చెందిన కారం వీరలక్ష్మి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి, డీఈవో వై.మల్లేశ్వరరావు, ఎడియం & హెచ్ఓ జి.శిరీష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, రవికుమార్, డిఎల్డిఓ కోటేశ్వరరావు, తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, సిడిపిఓ సంధ్యారాణి, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్,స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు,పిహెచ్ఓ చిట్టిబాబు, పిఏఓ ఎల్.రాంబాబు, ఏడిఏలు కె.సావిత్రి, సిహెచ్ కె.వి. చౌదరి, ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాస రావు, వెలుగు ఏపీడి దేగలయ్య, ఏఎస్ఓ విజయ భాస్కర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జునరావు, సాయి సతీష్, పి.వెంకటరమణ, చైతన్య, సుబ్బారావు, ఏఈ దొరబాబు, డిడి ఆఫీస్ సూపర్డెంట్ బి.కిషోర్, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామతులసి పాల్గొన్నారు.

జి.సతీష్ కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.సతీష్ సిద్ధాంత వ్యాసం "ఎనర్జీ ఎఫీషియంట్ అండ్ రిలయబుల్ రూటింగ్ మెకానిజమ్స్ ఫర్ డేటా డెలివరీ ఇన్ వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. జి.సతీష్ తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ & సిస్టమ్స్ ఇంజనీరింగ్ (సిఎస్ & ఎస్ఈ) విభాగం ప్రొఫెసర్ డా.కె.నాగేశ్వరరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

రాష్ట్ర డిజిపి తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ ఎంపి ఉదయ్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు ని సర్పవరం పోలీస్ గెస్ట్ హౌస్ నందు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 7 అర్జీలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పరిశీలించిన ఆర్డీవో రాజు

ఆచంట, నరసాపురం, మేజర్ న్యూస్ : డివిజన్లో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో దాసి రాజు సోమవారం పరిశీలించారు. ఆచంట కోడేరులో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న రి సర్వే ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డులు అందుకున్న జాగృతి ఉపాధ్యాయులు

కైకలూరు,మేజర్ న్యూస్ : సావిత్ర భాయ్ పూలే నేషనల్ ప్రతిభ అవార్డులు అందుకున్న జాగృతి ఉపాధ్యాయులు విద్యారంగంలో ఎనలేని ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారు జాగృతి పాఠశాల ఉపాధ్యాయులకు సావిత్రి బాయ్ పూలే నేషనల్ ప్రతిభ అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఎంఎల్‌సి కె ఎస్ లక్ష్మణరావు ఉపాధ్యాయులైన ఎస్ బంగారు లక్ష్మి ఎన్ మరియమ్ములకు ప్రతిభ అవార్డులను అందజేశారు.

ఈ ప్రతిభ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను జాగృతి పాఠశాల ప్రిన్సిపల్ పానేం జయ కిషోర్ బాబు ఉపాధ్యాయుల బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మెలుకువలు విద్యను అందజేస్తున్న మహిళ ఉపాధ్యాయులు సావిత్రి భాయ్ పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థుల సర్వతాముఖి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం గ్రామం నుండి జగన్నాధపురం గ్రామం వరకు ఎన్ఆర్ఈజీఎస్ 61 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి. గతంలో పల్లెపోరు కార్యక్రమం,ఎన్నికల క్యాంపెనింగ్‌లో జగన్నాధపురం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నవబ్ పాలెం గ్రామం నుండి జగన్నాధపురం గ్రామం వెల్లు రహదారిని అక్కడ జరుగుతున్న పనుల నాణ్యతను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని గ్రామీణ రహదారుల నిర్మాణానికి కూటమీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ప్రతి పల్లెలో రోడ్లు నిర్మాణాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట ఈతకోట తాతాజీ,అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి,పాలూరి వెంకటేశ్వరరావు, నర్సి సోమేశ్, మద్దాల మణికుమార్, నల్లగంచు రాంబాబు, చాప ల రమేష్, గట్టిం నాని, అడ్డగర్ల సూరి, బైయనపాలెపు ముఖేష్ , ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

ప్లాస్టిక్ నిరోధానికి అందరు సహకరించాలి

ఇరగవరం మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ వాడకం నిరోధానికి అందరు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ కోరారు. జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వాడకంలో అందరూ ఎక్కువ ఆసక్తి చూపడంవల్ల క్రమేపి నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. ఈ పరిస్థితి రావడానికి సరియైన అవగాహన లేకపోవడం, నివారణ చర్యలు తీసుకోకపోవడమే ప్రధాన కారణమన్నారు. మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలిని ఆదేశించారు. ప్రజలందరూ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, స్థానంలో స్టీల్ లేక రాగి పాత్రలు ఉపయోగించుకోవాలని కోరారు. వీటిని ఉపయోగించిన వెంటనే మంచినీటితో శుభ్రపర్చుకుని మళ్ళీ ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధ ఉద్యమం జిల్లానుండి ప్రారంభమై గ్రామాల్లో పూర్తిస్థాయిలో అమలుకు అందరూ సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్యామలాదేవి

భీమవరం/నర్సాపురం,మేజర్ న్యూస్ : మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ ఉప్పలపాటి కృష్ణం రాజు జయంతి సందర్భంగా భీమ వరం డివిఎన్ఆర్ కళాశాలలో కృష్ణం రాజుసతీమణి శ్యామలాదేవి ఆధ్వర్యంలో యూకే ఇండియా దయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ శిబిరాన్ని శ్యామలాదేవి ప్రారంభించారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి వందల సంఖ్యలో షుగర్ పేషెంట్లు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు తీసుకున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సోదరుడు బండారు పటేల్ రాజా నాయుడు ఆయన కుమారుడు చేతన శ్రీ వంశీ తదితరులకు పాల్గొన్నారు. తొలుత కృష్ణంరాజు జయంతి సందర్భంగాముందుగా శ్యామలాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

మండల సమావేశాలకు హాజరు కాకపోతే ఎలా?

- అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : మండల వార్షిక బడ్జెట్ సమావేశం జరుగుతున్న సమాచారం అందిన వివిధ శాఖ అధికారులు గైర్హాజరు కావడంపై రంపచోడవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బంధం శ్రీదేవి అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు పండా వెంకట లక్ష్మి, ఎం.పి.టి.సి సభ్యులు, సర్పంచులు, ఎంపిడిఓ సుండం శ్రీనివాసు దొర, ఆయా శాఖల మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలం వార్షిక బడ్జెట్ వివరాలు ప్రతిపాదనలు తెలియజేయడం జరిగింది. 2025-26 సంవత్సరం రంపచోడవరం మండలం వార్షిక బడ్జెట్ అన్ని పద్దుల కింద ఆదాయం 43 కోట్ల 20 లక్షల ఏడు వేల 21 రూపాయలు చూపించారు. అలాగే అన్ని పద్దతులు కింద వ్యయం 43 కోట్ల 19లక్షలు 61వేల 965 రూపాయలు చూపించగా మిగులు బడ్జెట్ 45 వేల 56 రూపాయలుగా ప్రతిపాదించారు. మండల సమావేశంలో ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు అలాగే మండల సమావేశాలకు హాజరై సమస్యల పరిష్కారానికి సహకరించవలసిన అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టడం పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశం నకు హాజరు కానీ మండల స్థాయి అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై బహిరంగ ప్రకటనలకు ఫుల్ స్టాప్ పెట్టండి..

జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట,మేజర్స్యూస్:సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై బహిరంగ ప్రకటనలకు తెలుగుదేశం పార్టీ పెద్దలు ఫుల్ స్టాప్ పెట్టాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. గత కొన్ని రోజుల నుంచి సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై తెలుగుదేశం నాయకులు పలువురు బహిరంగ ప్రకటనలు చేయడం, పలు మీడియా సంస్థల్లో వార్తలు చక్కెర్లు కొట్టడంపై తుమ్మలపల్లి రమేష్ సోమవారం స్పందించారు. డిప్యూటీ సీఎం పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్డీఏ కూటమి ఏర్పడ్డానికి తమ అధినేత పవన్ కల్యాణ్ ఎంతో త్యాగం చేశారన్నారు. పవన్ కళ్యాణ్ ముందడుగు వేసి టిడిపితో కలవకపోతే అసలు ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడేదే కాదన్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీ వైసిపి సైతం ఎన్నోసార్లు మాట్లాడిందన్నారు. సీఎం అభ్యర్థిగా పోటీ చేయాల్సిన ఆయన ప్రజా శ్రేయస్సు కోసం టీడీపీ, బీజేపీని కలిపి కూటమిగా ఏర్పడి 21 సీట్లు మాత్రమే తీసుకుని డిప్యూటీ సీఎం పదవి తీసుకున్నారన్నారు. ఆయన స్థాయికి డిప్యూటీ సీఎం పదవి చిన్నదని రాబోయే రోజుల్లో ఆయన సీఎం అవుతారన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచాక కేంద్ర ప్రభుత్వంతో సమావేశమై రాష్ట్ర రాజధాని అమరావతికి, పోలవరానికి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు భారీగా ఆర్థిక ప్యాకేజీ తీసుకువచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర రాజకీయానికే పరిమితమైన వ్యక్తి కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ప్రచారం నిర్వహించాలని పవన్ కళ్యాణ్ ని కోరిందన్నారు. ఆయన ప్రచారం నిర్వహించిన అన్ని నియోజకవర్గాల్లో బిజెపి విజయ డంకా మోగించిందన్నారు. టీడీపీకి చెందిన పలువురు డిప్యూటీ సీఎంగా లోకేష్ చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమిగా ఉన్న సమయంలో ఇంకా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కూడా పూర్తవకుండా పదవుల కోసం మాట్లాడితే ప్రతిపక్షాలకు లోకువవుతామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలన బాగుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పది సంవత్సరాల పాటు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఉండాలని ఆకాంక్షిస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో పదవుల అంశాలు తెరపైకి తీసుకువచ్చి కూటమి పార్టీల మధ్య దూరం పెంచే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వెంటనే దీనిపై పార్టీ పెద్దలు స్పందించి పదవుల కోసం వ్యాఖ్యలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడుగుజాడల్లో తాము నడుస్తున్నామని కూటమి నాయకులంతా కలిసి పనిచేద్దామని రమేష్ పేర్కొన్నారు.

రైతుల సమస్య పరిష్కరించేందుకే రీ సర్వే

- నవాబుపాలెం సభలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూముల స్థల వివాదాల పరిష్కారానికి గత ప్రభుత్వం చేసిన అర కోర సర్వే వివాదాల పరిష్కారానికి ఈ రీ సర్వేపరిష్కారం చూపుతోందని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే, బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో జిల్లాలోనే ప్రప్రదమంగా తలపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రీ సర్వే వల్ల ఏళ్ల తరబడి రైతుల ఎదుర్కొంటున్న భూ సమస్యలు, భూతగాదాలు శాశ్వత పరిష్కారం చూపేం దుకు కృషి చేస్తున్నామన్నారు. నవాబుపాలెంలో ఉన్న 690 ఎకరాల భూ సర్వేను నాలుగు నెలల పాటు సర్వే బృందాలు సర్వే చేపడుతుందని వివరించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సారత్యంలో రాష్ట్రానికి పుష్కలంగా నిధులు సమకూరుస్తున్నారని ఆ నిధులు ఏమాత్రం నిరుపయోగం కాకుండా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్‌లో నిష్పక్షపాతంగా ప్రజా శ్రేయస్సు కోసం ఖర్చు పెడుతు న్నారన్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి నిష్పక్షపాతంగా పనిచేస్తుందని రాబోయే నాలుగేళ్లలో దేశంలోని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. ఆర్డిఓ కతీఫ్ కౌసర్ భానో మాట్లాడుతూ గ్రామంలో రైతులంతా ఈ రీ సర్వే కార్యక్రమానికి సహకరించాలని నాలుగు నెలలపాటు రెవెన్యూ ఉద్యోగులు అంతా గ్రామంలో ముందస్తుగా రైతులకు నోటీసులు ఇచ్చి సర్వే చేపడతారని వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకుని ఇబ్బంది పడ్డ బాలుడికి టిడిపి సీనియర్ నాయకులు మద్దుకూరి ధనరాజు ఆధ్వర్యంలో గ్రామంలో దాతలు రూ. 40వేలు అందించగా, వాటితో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంతంగా మరో 10 వేలు జత చేసి 50వేలు ఆర్థిక సాయం అందించారు. వాటితో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దుకూరి గంగ భవాని, ఎంపీటీసీ బండి వెంకటలక్ష్మి, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, పాలురి వెంకటేశ్వరరావు,మద్దాల మణికుమార్, దళిత నాయకులు చాపల రమేష్,బిజెపి నాయకులు నరిసి సోమేశ్వరరావు, తాసిల్దార్ ఎం సునీల్ కుమార్, సర్పంచులు పోతుల అన్నవరం, పీతల బుచ్చిబాబు, శనగన రాంబాబు, బేదపూడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.